## సీతారాంపురం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన...





**అక్షర విజేత ఉదయగిరి :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారాంపురం మండలంలో మారం రెడ్డి పంచాయతీ పరిధిలోని గంధం వారి పల్లిలో 5 లక్షలతో తీసి రోడ్డు నిర్మాణం అలాగే మండల నిధులలో భాగంగా సంగసానిపల్లి లో 5 లక్ష రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం, సీతారాంపురం టౌన్‌లో 10 లక్షల రూపాయలతో సీ సీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు..ఎంపీపీ చింతంరెడ్డి.పద్మావతి మాట్లాడుతూ పనులు త్వరితగతిన,నాణ్యతతో పూర్తిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ సీపీ కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి,మాజీ జడ్పీటీసీ దుగ్గిరెడ్డి.గురవారెడ్డి,ఎంపీటీసీ పాలగిరి.అల్లూరు రాజు,పానేం. రమణయ్య, గాజులపల్లి రాజ మోహన్ రెడ్డి,అయ్యావారిపల్లె సర్పంచ్ చింతనబోయిన దుర్గా ప్రసాద్,బాలినేని.మాబయ్య,తిరుపాలు,లకిడి.బ్రమ్మయ్య,వెంకట రెడ్డి,చింతం రెడ్డీ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భీమవరం పచ్చని పరిశుభ్రంగా ఉండాలి...

**ఎమ్మెల్యే అంజిబాబు తో ముఖ్యమంత్రి చంద్రబాబు..**



**అక్షరవిజేత,భీమవరం :** పచ్చదనం పరిశుభ్రంగా భీమవరం ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.శనివారం తణుకు పట్టణానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హెలీప్యాడ్ వద్ద భీమవరం ఎమ్మెల్యే రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు తో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. భీమవరం పచ్చని పరిశుభ్రంగా ఉండాలన్నారు. దీనిపై ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భీమవరం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, పరిశుభ్రతే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.

## మహెూన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు...

**పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం ..**
**పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే అంజిబాబు...**




**అక్షరవిజేత,భీమవరం :** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని, మహెూన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన భీమవరం మావుళ్ళమ్మ దేవస్థానం వద్ద ఎమ్మెల్యే అంజిబాబు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన చేసిన ప్రాణత్యాగంతో రాష్ట్రం ఏర్పడిందని, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అదే పునాది అయ్యిందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం, వర్తక సంఘం, మండలి సంఘం సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళి





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహెూన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా స్థానిక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటుచేసిన శ్రీరాములు విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సంయుక్తంగా జయంతి నిర్వహించారు.సంఘం కార్యదర్శి నున్న సుందర్రావు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం ఆశువులు బాసిన పొట్టి శ్రీరాములు మీ అందరికీ ఆదర్శం అన్నారు. సంఘం పూర్వాధ్యక్షులు పేరూరు కాశయ్య, మండవిల్లి నాగేంద్రరావు,ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళి మాట్లాడుతూ హరిజనులకు దేవాలయ ప్రవేశం కల్పించాలని, వితంతువులకు పునర్వివాహం చేయాలని ఆయన పోరాటం చేశారని గాంధీజీ ఉద్యమ పోరాటానికి ఆకర్షితులై చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి ఆస్తులన్నీ తల్లిదండ్రులకు సోదరులకు అప్పగించి సబర్మతి ఆశ్రమంలో గాంధీజీకి తోడుగా నిలిచారన్నారు. క్విట్ ఇండియా ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో పాల్గొని అనేకసార్లు జైలు జీవితం అనుభవించారన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి అనిల్, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి భోగవల్లి రమేష్, ఆలయ కార్యదర్శులు ఆలపాటి చిన్నా, ఆలపాటి సత్యనారాయణ, గ్రంథాలయ కార్యదర్శి కొత్త శివ, సహాయ కార్యదర్శి హనుమంతు, డైరెక్టర్లు రాంబాబు, పులవర్తి రాంపండు, పులవర్తి పవన్, ఆంజనేయులు, పొన్నగంటి వెంకటరామయ్య, పెరుమాళ్ళ వెంకటరత్నం, ఉపాధ్యక్షులు పెనుగొండ శీను, పొన్నగంటి నాగలక్ష్మి, కొండూరి రాము కార్యదర్శి మండా పవన్ పాల్గొన్నారు. అనంతరం జూబ్లీ రోడ్లో చలివేంద్రాన్ని ప్రారంభించారు.

**శ్రీరాముల ఆత్మ త్యాగం వెలకట్టలేనిది**

అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మ త్యాగం వెలకట్టలేనిదని చరిత్రలోఎన్నటికీ నిలిచి ఉంటుందని రాబోయే తరాలకు ఆయన ఔన్నత్యాన్ని,త్యాగం,దేశభక్తి వంటి సద్గుణలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలని వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ కే గోపాల్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట రామన్న గూడెం లోని వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో నిర్వహించిన పొట్టిశ్రీరాములు జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు కార్యక్రమంలో విశ్వవిద్యాలయం విస్తరణ సంఖ్యలకు డాక్టర్ బి గోవిందరాజులు,అధ్యాపకేతరులుపిఎన్ఎస్‌కిరణ్,శ్రీనివాస్,ఆదిత్య,రాజుసిబ్బంది పాల్గొన్నారు.

# టాలీవుడ్ కు ఐటి షాక్

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తెలుగు చలనచిత్ర పరిశ్రమ సంబంధించిన బడా నిర్మాతలు చాలా మంది ఇప్పుడు ఆదాయపు పన్నుశాఖ వలలో చిక్కుకుని గిలగిల లాడుతున్నారు. తెలుగు సినీ ఫ్యాషన్ నుంచి కనీసం 100 కోట్లకు పైగా అపరాధ రుసం ఆదాయపన్ను శాఖకు త్వరలో రావచ్చు అనే విషయం పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. దీనిలో పరిశ్రమ లోని రెండు పెద్ద సంస్థలు, ఇద్దరు ముగ్గురు చిన్న నిర్మాతలు ఉన్నారని సమాచారం. ఇటీవలే సినీ పరిశ్రమలో చాలా సంస్థల మీద దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఆదాయపన్ను శాఖ దాడుల వైనం ఎలా వుంటుంది అంటే, అసలు దాడులు జరిగాయా లేదా అన్నది కూడా అధికారికంగా చెప్పరు. దాడులు జరిగాయి అని వార్త మాత్రమే వస్తుంది .అలా అలా తెలుసుకున్న సమాచారం ద్వారా. ఆ తరువాత మరేమి అయిందో తెలియదు.ఏం దొరికిందో, దొరకలేదో,అన్నది అధికారికంగా చెప్పరు. ఆదాయపన్ను శాఖ విధి విధానాలు అలా వుంటాయి. అందువల్ల అలాట. .ఇలాట..అని కబుర్లు చెప్పుకోవడమే.అయితే పరిశ్రమంలోనే అంతర్గత వ్యక్తులు నుంచి వారికి సంబంధించిన సమాచారం ఏదో రూపంలో బయటకు వస్తుంది. ఆ సమాచారం మేరకు ఈసారి జరిగిన ఆదాయపన్ను శాఖ దాడులు తెలుగు సిని పరిశ్రమను కాస్త గట్టిగా కుదిపేసాయి. కేవలం మూడు నాలుగు నిర్మాణ సంస్థలకు మాత్రమే ఈ దాడులు పరిమితం కాలేదు. ఆ సంస్థలతో సంబంధం వున్న పెట్టుబడిదారులు, చిత్ర పంపిణీదారులు, స్నేహితులను కూడా చుట్టుకున్నాయి. వీళ్ల దగ్గర దొరికిన ఆధారాలు, డాక్యూమెంట్లతో, ఫోన్ మెసేజ్ లతో, ఫోన్ ల్లో వుండే ఎక్స్ ఎల్ రికార్డులతో ఒకరికి ఒకరికి లింక్ లు ఏర్పడ్డాయి.ఇప్పుడు వీరంతా ఆదాయపు పన్ను కార్యాలయం చుట్టూ వాయిదాలకు తిరుగుతున్నారు. ఇటీవల దాడులు జరిగిన ప్రతి చోటా స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు, బీరువాలు అన్నీ ఇప్పుడిప్పుడే విడుదల చేసారు. ఇక దొరికిన ఆధారాల మేరకు రోజు విడిచి రోజు, లేదా వారానికి రెండు రోజులు సంబంధిత అధికారుల దగ్గర విచారణలు కొనసాగుతున్నాయి.ఓ పెద్ద నిర్మాణ సంస్థ గట్టి ఇబ్బందుల్లో ఇరుక్కుందని తెలుస్తోంది. ఈ సంస్థ ఓ భారీ పాన్ ఇండియా లేదా పాన్ వరల్డ్ సినిమాను పంపిణీ చేసింది. ఆ టైమ్ లో ఆ సినిమా నిర్మాత పది కోట్లు బ్లాక్ కావాలని అడిగినట్లు తెలుస్తోంది. అలా ఇవ్వడంతో, దాన్ని థియేటర్ కలెక్షన్ల దగ్గర అడ్జస్ట్ చేయాల్సి వచ్చింది. ఇలా అన్ని థియేటర్ల దగ్గర అడ్జస్ట్ చేసారు. ఇది కామన్ ప్రాక్టీస్. భారీ సినిమాలు అన్నింటికీ ఇలా జరుగుతూ వుంటుంది. అయితే ఇక్కడ సమస్య ఏమిటంటే ఈ పనులు చూసే ఆఫీసు అకౌంటెంట్ మొత్తం వివరాలు ఓ బుక్‌లో రాసుకున్నారు. ఎందుకంటే యజమాని ఎప్పుడు అడిగితే అప్పుడు చెప్పాలి కదా. కానీ ఆ బుక్‌ను ఎక్కడో దాచకుండా ఆఫీసులోనే వుంచినట్లు తెలుస్తోంది. అది కాస్తా ఆదాయపన్ను శాఖకు దొరికినట్లు వినిపిస్తోంది. దాంతో ఇప్పుడు ఆ సంస్థకు కనీసం 40 నుంచి 50 కోట్లు పెనాల్టీ తప్పదని పరిశ్రమ వర్గాలు చెప్పుకుంటున్నాయి.మరో సంస్థ ఇటు ఆదాయపన్ను లెక్కలతో పాటు, జిఎస్టీ వ్యవహారం కూడా ఎదుర్కోవాల్సి వస్తోందని తెలుస్తోంది. ఈ సంస్థకు మరో నిర్మాతకు మధ్య జరిగిన లావాదేవీలు ఒకరి ఫోన్ లో ఎక్స్ ఎల్ షీట్ ద్వారా దొరికాయని తెలుస్తోంది. దాని వల్ల ఇప్పుడు ఈ బడా సంస్థ కూడా దాదాపు 50 కోట్ల వరకు పెనాల్టీ కట్టాల్సి వస్తోంది.అయితే ఆ మరో నిర్మాతకు మాత్రం ఇతరత్రా వ్యాపారాలు వుండడం వల్ల పెద్దగా ఇబ్బంది వుండదని అంటున్నారు. కష్టాల్లో వున్న ఓ నిర్మాత కూడా పన్ను సమస్యలు ఎదుర్కొంటున్నారు. అసలే సినిమాలు ఆడక, ఆర్థిక ఇబ్బందుల్లో వుంటే, ఆర్థిక లావాదేవీలు సంబంధించి చాలా పన్ను ఎగవేతలు కనిపించడంతో అకౌంట్లు అన్నీ సీజ్ చేసారని తెలుస్తోంది.ఇప్పుడు అవన్నీ మళ్లీ రెగ్యులర్ కావాలి అంటే ముందుగా కొన్ని కోట్లు అయినా డిపాజిట్ చేయాల్సి వుంటుంది.

టాలీవుడ్ మొత్తం మీద సంస్థలు అయితేనేం,వ్యక్తులు అయితేనేం దాదాపు అయిదు నుం చి ఆరుగురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీళ్లందరి కేసులు తేలి,అన్ని లెక్కలు తేలితే ఎంత లేదన్నా కనీసం 100 కోట్లు ఆదాయపన్ను శాఖకు పెనాల్టీ రూపంలో కట్టాల్సి వుంటుంది అని టాలీవుడ్ ఇన్ సైడ్ వర్గాల బోగట్టా. దీంతో ఇప్పుడు ప్రతి నిర్మాణ సంస్థ అన్ని విధాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. కనీసం వేదికల మీద మాట కూడా జారడం లేదు.

# లోసరి లో రూ.3.15 కోట్లతో సబ్ స్టేషన్ కు భూమి పూజ..

**ఇక శివారు గ్రామాల్లో విద్యుత్ ఓల్టేజ్ సమస్యలు పరిష్కారం .. ఎమ్మెల్యే అంజిబాబు...**





**అక్షరవిజేత,భీమవరం :** శివారు గ్రామాల్లో ఇక విద్యుత్ ఓల్టేజ్ సమస్యలు ఉండవని, వాటి పరిష్కారానికే 33/11కేవీ సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం లోసరి గ్రామంలో రూ 3 కోట్ల 15 లక్షలతో 33/11కేవీ సబ్ స్టేషన్ కు ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఈ ఉప కేంద్రంతో లో వొల్టేజి సమస్య నిర్మూలన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతాయని, బర్రివాని పేట, దొంగపిండి, గరివిడిదిబ్బ, గూట్లపాడు, కొత్త పూసలమర్రు, లోసరి, తోకతిప్ప, నాగేంద్రపురం,నాగిడిపాలెం గ్రామాలు ఎంతో లబ్ధి పొందుతాయని అన్నారు.3830 గృహ విద్యుత్ వినియోగదారులు, 242 వాణిజ్య విద్యుత్ వినియోగదారులు, 86 వీధి లైట్లు,రక్షిత మంచినీటి పథకం స్కూల్స్,వివిద దేవాలయాలు, 345 వ్యవసాయ ఆక్వా కనెక్షన్లు, 1 హై టెన్షన్ పరిశ్రమలకు ఈ ఉప కేంద్రం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు, ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతలో రాయలం పంచాయతీ మొదటి స్థానంలో ఉండాలి ఎమ్మెల్యే అంజిబాబు...







**అక్షరవిజేత,భీమవరం :** పరిశుభ్రతలో రాయలం పం చాయతీ మొదటి స్థానంలో ఉండాలని, దీనికి ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం రాయలం గ్రామంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్తలను వేరే వేరు చేసి అందించాలని, ఎక్కడ బడితే అక్కడ చెత్త వేయకూడదని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలను కూడా పెంచాలని అన్నారు. అనంతరం మహిళలకు డస్ట్ బిన్స్ అందించి పారిశుధ్య కార్మికులను ఎమ్మెల్యే అంజిబాబు సత్కరించారు. కార్యక్రమంలో రాయలం వాసులు, జనసేన, టీడీపి బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## పీసా మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా చప్పలి శంకర్ రావు ఎన్నిక



**అక్షరవిజేత ,హుకుంపేట :** హుకుంపేట మండలంలో 33 పంచాయతీలో ఇటీవల జరిగిన పెసా ఎన్నికలో గెలిచిన నూతన పీసా కమిటీ ఉపాధ్యక్షులు కార్యదర్శుల ఎన్నికలో మండల పీసా కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా అధ్యక్షులుగా చప్పలి శంకర్ రావును ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా పెసా అధ్యక్షులు చప్పాలి శంకర్ రావు మాట్లాడుతూ హుకుంపేట మండలంలో నా మీద నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న పీసా కమిటీ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నానని అలాగే మండల పరిధిలో పెసా చట్టం అమలుకు మండలంలో ప్రతి పంచాయితీలో తిరిగి అవగాహనా కల్పించి గిరిజన చట్టాలు హోక్కులపై అవహగాహన కల్పించి గిరిజన ప్రాంతంలో 1/70 చట్టాలను అమలాయే విధంగా కృషి చేస్తానని అలాగే జీవో నెంబర్ 3 కోసం ప్రతి ఒక్క నిరుద్యోగులకు అవగాహన కల్పించేలా చూస్తానని మండల పెసా అధ్యక్షులు చప్పాలి శంకర్ రావు అన్నారు అలాగే మండలంలో పీసా అధ్యక్షులు ఉపాధ్యక్షులుగా సాగోరి అప్పల కొండ,ప్రధాన కార్యదర్శి గా జన్ని వెంకట రమణ,లతో పాటు జాయింట్ సెక్రటరీ గా శెట్టి జయరాం,కోశాధికారిగా పాడి భరత్,అధికార ప్రతినిదిగా సొంటెన కీర్తన,కార్యనిర్వాహక సభ్యులు గా కొర్ర కొండబాబు, ప్రధాన సలహా దారులు గా అర్మ వైకుంఠ రావు,మత్యరాజు, నాగమణి కుమారి, అశోక్ కుమార్, మోహన్ రాజులను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది ఎన్నికైన సభ్యులను దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు.ద

## 8 బీరు బాటిల్స్, 12 బ్రాందీ సీసాలు స్వాధీనం ,ఒక వ్యక్తి అరెస్టు



**అక్షరవిజేత,దేవీపట్నం :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం అంగుళూరు గ్రామ పరిసరాల్లో ఒక వ్యక్తి మద్యం విక్రయిస్తున్నాడు అని వచ్చిన సమాచారమేరకు దేవీపట్నం ఎస్ఐ కే షరీఫ్ దాడులు నిర్వహించగా ఒక వ్యక్తి నుంచి ఎనిమిది బీరు బాటిళ్లు, 12 బ్రాందీ సీసాలు గుర్తించి ఆ వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్సై కే షరీఫ్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరూ కూడా అక్రమ సారా, లిక్కర్ వ్యాపారం అమ్మిన ట్రాన్స్పోర్ట్ చేసిన శాఖపరమైన చర్యలు తప్పవని అంటున్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో అవగాహన లేకనే మోసాలు.. దుర్గ ప్రసాద్...




**అక్షరవిజేత,భీమవరం :** వస్తువుల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణంలకు సంబంధించి న సమాచారాన్ని అందించడం వినియోగదారుల హక్కు అని జిల్లా వినియోగదారుల పరిరక్షణ రక్షణ సమితి నాయకులు మేళం దుర్గాప్రసాద్ అన్నారు. భీమవరం వండర్ కిడ్స్ స్కూల్లో శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కు దినోత్సవాన్ని నిర్వహించారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం 500 పైన సంఘాలు ఉన్నాయని, వినియోగదారుల్లో చైతన్యం, వారి సంరక్షణ, సంక్షేమం, సేవాలోపాలు, వినియోగదారుల విద్య తదితర అంశాలలో ఈ సంఘాలు, సంస్థలు పని చేస్తున్నాయని అన్నారు. ఈ చట్టం ప్రకారం వినియోగదారులుగా మనకు ఆరు హక్కులు ప్రకటించిందన్నారు. స్కూల్ డైరెక్టర్ అల్లు రామకృష్ణ, అల్లు వనజాక్షి, ప్రిన్సిపాల్ వాణి, న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారని, భారత ప్రభుత్వం 1989లో మార్చి 15 న వినియోగదారుల దినోత్సవంగా ప్రకటించిందని, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మనం ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ వినియోగదారుల పరిరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించి ప్రతి వినియోగదారుడు ప్రశ్నించే హక్కు ఉండాలని అన్నారు. అనంతరం 39 మంది విద్యార్థులకు పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

## అక్రమంగా తరలిస్తున్న 1100 కిలోల రేషన్ బియ్యం పట్టివేత



**అక్షర విజేత రాజవొమ్మంగి :** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి గ్రామ శివారుణ అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని రెవెన్యూ శాఖ అధికారులు స్వాధీనపరచుకున్నారు తహసిల్దార్ అల్లు సత్యనారాయణకు వచ్చిన సమాచారం మేరకు వెంకటేశ్వర థియేటర్ సమీపంలో వాహన తనిఖీ నిర్వహించగా మొగలి తాతయ్య అనే వ్యక్తి బడదనాంపల్లి గ్రామం నుంచి ఏలేశ్వరం అశోక్ లేలాండ్ ట్రక్కులో 22 బస్తాలు సుమారు( 1100 కిలోలు )రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అల్లు సత్యనారాయణ ఆర్ ఐ వీఆర్వో ఉన్నారు

# ప్రభుత్వ నిబంధనలకు పాతరా వేస్తున్న అరకు మారుతి వైన్స్






### విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు అడుగడుగున బెల్టు షాపులు పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

**అక్షరవిజేత,అరకులోయ :** అల్లూరి జిల్లా అరకులోయ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని డుంబ్రిగూడ మండలం అరకు సంత బయలు గ్రామంలో ఉన్న మారుతి వైన్స్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు పాతర వేస్తూ ఇష్టారాజ్యంగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు.ప్రైవేట్ మద్యం దుకాణం కావడంతో తాము చెల్లించిన దరఖాస్తు ఫీజులు,లైసెన్స్ రుసుము,నిర్వాహన ఖర్చులు, ఇతరత్రా పార్ట్నర్ల లాభాలు పంచుకొని సొమ్ములు పెంచుకోవాలన్న అత్యాశతో నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు ఇష్ట రాజ్యంగా కొనసాగిస్తున్నారు.వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ మద్యం దుకాణం యజమాని అయిన ఒకరికి మూడు మద్యం సీసాలు మాత్రమే విక్రయించవలసి ఉంటుంది.అందుకు విరుద్ధంగా ఎక్కువగా విక్రయిస్తే ఎక్సైజ్ శాఖ నూతన పాలసీ ప్రకారం ఆ షాపు లైసెన్సు రద్దు చేయవలసి ఉంటుంది. వాస్తవానికి మొదటి విడతగా ఎక్సైజ్ శాఖ హెచ్చరికలతో విడిచిపెట్టి రెండవ దఫాకూడా ఇదే తప్పు పునారావృతమైతే సబ్ సీట్ చేసి లైసెన్స్ క్యాన్సిల్ చేయవలసి వస్తుంది.అయితే అరకు మారతి వైన్స్ కు ఇటువంటి భయం ఏమి లేదని స్థానికులు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారమే ధ్యేయంగా పెట్టుకుని 42 నుండి 50 సీసాల వరకు విక్రయిస్తూ ప్రభుత్వానికి సవాలు విసిరుతున్నారు.ప్రజా ప్రతినిధుల అండదండల్లో,ఎక్సైజ్ శాఖ ఆశీస్సులో తెలియదు గాని అరకు మారుతి వైన్స్ యాజమాన్యం మాత్రం ఇష్టారాజ్యంగా మద్యమిక్రయాలు కొనసాగిస్తుండడంపై ఈ ప్రాంత ప్రజలు ఆశ్చర్యాన్ని గురి అవుతున్నారు.ఈ వైన్ షాప్ నిర్వాహకం వలనే గతంలో ఎన్నడు లేని విధంగా బెల్టు షాపులు ఇబ్బడి ముబ్బడిగా దర్శనమిస్తున్నాయి.నిబంధనలకు పాతర వేయడంతో ఎవరికి వారే ఇష్టారాజ్యంగా మద్యం కొనుగోలు చేస్తూ తమ తమ గ్రామాలలో దర్జాగా అనాధికార బెల్టు షాపులను నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ ఎక్సైజ్‌శాఖ ఎందుకు మౌనంగా ఉండి పోతుందో. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందో అర్థం కావటం లేదని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇది ఇలా ఉండగా అధికారులు అరకు మారుతి వైన్స్ యాజమాన్యం తో కుమ్మక్కై నెలవారి కమీషన్లను దండిగా తీసుకుంటూ విచ్చల విడి మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఇక్కడ విస్తృతంగా వినిపిస్తున్నాయి.ఈ ఆరోపణలకు బలం చేకూరే విధంగా ఎక్కడికక్కడ బెల్టు షాపులు దర్శనమిస్తూనే ఉన్నాయి.వైన్ షాపులో ఉండే విధంగా బెల్టు షాపుల్లో కూడా కేసులు కేసులు మద్యం సీసాలు దర్శనమిస్తూనే ఉన్నాయని ఆయా ప్రాంతాల ప్రజలు గగ్గోలు పెడుతూనే ఉన్నారు.అయినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు తనిఖీలు నిర్వహించడం లేదని,దాడులు చేపట్టడం లేదని కేసులు నమోదు చేయడం లేదని గిరిజనులు మండిపడు తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉదయం 10 నుండి 10 గంటల వరకు మాత్రమే విక్రయాలు జరపవలసి ఉంటుంది అయితే అరకు మారుతి వైన్స్ యాజమాన్యం మాత్రం ఉదయం 9 గంటల నుండి విక్రయాలు ప్రారంభించి రాత్రి 11 గంటల





వరకు కూడా విక్రయాలు జరుగుతున్నట్లు అరకు సంత బయలు గ్రామ ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్, ఎక్సైజ్ సూపర్డెంట్ సుధీర్ అరకుసంత బయలు మారుతి వైన్స్ ఆగడాలపై ప్రత్యేక దృష్టి సారించి,నిఘా ముమ్మరం చేసి చర్యలు తీసుకోవాలని షాప్ లైసెన్స్ రద్దు చేయాలని వైన్ షాప్ యాజమాన్యానికి సహకరిస్తున్న అరకులోయ ఎక్సైజ్ శాఖ అధికారులు,సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలతోపాటు మద్యం నిర్మూలన వ్యతిరేక సమితి సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.దీనిపై ఉమ్మడి విశాఖ జిల్లాల ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ వి.సుధీర్ వివరణను ఆంధ్రప్రభ కోరగా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రాయలు జరిపితే కఠిన చర్యలు తప్పవని మొదట విడతగా ఐదు లక్షల రూపాయలు జరిమానా విధిస్తామని, రెండవ దఫా కూడా ఇదే తప్పు జరిగితే షాపు లైసెన్సను పూర్తిగా రద్దు చేస్తామని స్పష్టం చేశారు. అనధికా రిక బెల్టు షాపులు నిర్వహించడం చట్టరీత్యా తీవ్ర నేరమని అటువంటి వాటిని ఏ వైన్ షాప్ ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అరకు సంతబయలు మారుతి వైన్స్ పై కూడా తనిఖీలు చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# పేదలకు అభయ హస్తం సీఎం సహాయ నిధి....







### 39 మంది లబ్దిదారులకు రూ 46 లక్షల 28 వేల, 610...
### 5 నెలలో 72 మందికి 80 లక్షలు అందించాం .. ఎమ్మెల్యే అంజిబాబు...

**అక్షరవిజేత,భీమవరం :** పేదలకు అభయహస్తం సీఎం సహాయ నిధి అని,బాధిత కుటుంబాలకు ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్,ఎమ్మెల్యే పుల పర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 39 మంది లబ్ధిదారులకు రూ 46,28,610 ల చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని,మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని,వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందొచ్చనని అన్నారు. ఇప్పటి వరకు 5 నెలల్లో 72 మందికి రూ 80,98,251 ల చెక్కులను భీమవరం నియోజకవర్గంలో అందించామని అన్నారు.కార్యక్రమంలో టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు,పొత్తూరి బాపిరాజు,చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, పత్తి హరివర్దన్, యర్రంశెట్టి శివకృష్ణ, ఎంపీటీసీ యాళ్లబండి ఇందిరా, పడమటి రామకృష్ణ, కొప్పినిడి శ్రీనివాస్,అడ్డాల శ్రీరామ్మూర్తి,ఆకుల బాలరాజు,గుసిడి సూరిబాబు,చెరుకువాడ సతీష్,యాతం రామకృష్ణ,కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## 2000 పెన్నులు, పేడ్స్ తో అమ్మవారికి అలంకరణ

### పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, పేడ్స్ పంపిణీ...





**అక్షరవిజేత,భీమవరం :** పదో తరగతి పరీక్షలు సంద ర్బంగా భీమవరం మెంటేవారి తోటలోని విజయ కనకదుర్గ బాలాత్రిపుర సుందరి దేవి అమ్మవారికి 2000 పెన్నులు, పేడ్స్ తో ప్రత్యేక అలంకరణ చేశారు. ఈనెల 17 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలలో భాగంగా శనివారం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు కొమ్ము శ్రీనివాస్ దాతలు గొల్లపల్లి శ్యామ్ వెంకట త్రియాన్స్ దంపతులు, వి అస్తిత్, శ్రీసత్యభాను, యర్రా సురేష్ దంపతులు, కాకులపాటి భానుమూర్తి దంపతులు, బస్వ రుద్రరావు దంపతులు, బండి సీతారామ స్వామి దంపతులు, చొడపనీడి కిషోర్ దంపతులచే అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి పెన్నులు, పేడ్స్ తో అలంకరణ చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పెన్నులను పేడ్స్ అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బాల త్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## స్కిల్స్ డెవలప్ మెంట్ కోసమే జేసిఐ .. నేషనల్ వైస్ ప్రెసిడెంట్...






**అక్షరవిజేత ,భీమవరం :** స్కిల్స్ డెవలప్ మెంట్ అండ్ పర్స్ నాలటి డెవలప్ మెంట్ కోసమే జేసిఐ ఉందని నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జేసిఐ సిద్దార్థ్ భట్నాగర్ ( సూరత్) అన్నారు. జేసిఐ విజిట్ లో భాగంగా శనివారం భీమవరం జెపి రోడ్డులోని జేసిఐ కార్యాలయంకు విచ్చేశారు. ఆయన మాట్లాడారు. ఇండియా వారీగా సుమారు 82 వేల మంది జేసిఐ మెంబెర్స్ గా ఉన్నారని, 18 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వారికి సిల్బ్ డెవలప్ మెంట్, లీడర్ షిప్ డెవలప్ మెంట్, బిజినేష్ డెవలప్ మెంట్ కోసం ప్రత్యేక ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అనంతరం భీమవరం జేసిఐ ప్రెసిడెంట్ దాట్ల అశ్విని చైతన్య, ఇంటర్నేషనల్ కమిషన్ మెంబర్ పేరిచర్ల కృష్ణంరాజు సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో డా మధుబాబు, విజయ్ వర్మ, రమేష్, చైతన్య, శేఖర్, సాయి శ్రీ, రేవతి పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుతోనే ఉన్నతమైన విద్య సాధ్యం..





### బీఎస్పీ ప్రతిపాడు నియోజకవర్గ అధ్యక్షులు గునపర్తి అపురూప్...

**అక్షర విజేత... శంఖవరం:** భావితరాల భవిష్యత్తు ఉన్నతమైన విద్యతోనే సాధ్యమని బహుజన సమాజ్ పార్టీ ప్రతిపాడు నియోజకవర్గ అధ్యక్షులు గునపర్తి అపురూప్ అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రమైన శంఖవరం స్థానిక అంబేద్కర్ నగర్ సామాజిక భవనంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలకు రాయడానికి గల సామాగ్రిని బహుజన సమాజ్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు గునపర్తి అపురూప్, ఉపాధ్యక్షుడు కొంగు రమేష్, ప్రధాన కార్యదర్శి బత్తిన తాతాజీ అందజేశారు. అనంతరం గునపర్తి అపురూప్, మాట్లాడుతూ, ఉన్నతమైన విద్య భావితరాల భవిష్యత్తుకు దోహదపడుతుందని, ఉన్నతమైన విద్యను అభ్యసించి రాజ్యాంగాన్ని రాసిన మహనీయుడు అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. విలువైన విద్యతోనే సమానత్వం సాధికారత లభిస్తుందని అంతేగాక నేటి సమాజంలో బానిసత్వం పోతుందని, ఉన్నతమైన విద్యను అభ్యసించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని, పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు విలువైన బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ఉపాధ్యక్షుడు కొంగు రమేష్,ప్రధాన కార్యదర్శి బత్తిన తాతాజీ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి అంబేద్కర్ నగర్ కి మంచి పేరు తీసుకురావాలని కోరుతూ విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంకిపూడి అప్పారావు, బందిలి అభి, రాయి అమర్, పులి హర్ష వర్దన్, మరియు పదోవ తరగతి విద్యార్థులు మరియు జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# “అంబేద్కర్ ఆశయాల వారసుడు కాన్షీరాం”..

### ప్రత్తిపాడు బీఎస్పీ అధ్యక్షుడు అపురూప్... శంఖవరం లో ఘనంగా మాన్యవర్ కాన్షిరాం 91 వ జయంతి వేడుకలు...



**అక్షర విజేత..... శంఖవరం:** బహుజన ఉద్యమ పితామహుడు, డియస్4, బాంసెప్, బిఎస్పీ వ్యవస్థాపకుడు మాన్యవర్ కాన్షిరాం 91వ జయంతి సందర్భంగా బిఎస్పీ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం అధ్యక్షులు గునపర్తి అపురూప్ ఆధ్వర్యంలో బ్యాక్ వార్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ముఖ్య నాయకులు కె భీమాకర్, దడాల మహేష్, ఇనకోటి రాంబాబు అతిథులుగా హాజరై బిఎస్పీ ప్రత్తిపాడు నియోజకవర్గం అధ్యక్షులు గునపర్తి అపురూప్, ఉపాధ్యక్షుడు కొంగు రమేష్, ప్రధాన కార్యదర్శి బత్తిన తాతాజీ, శంఖవరం మండల అధ్యక్షుడు గునపర్తి రాఘవ, నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు అలంకరించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఘనంగా మాన్యవర్ కాన్షిరాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పీ నాయకులు మాట్లాడుతూ, మనువాదపు మహమ్మారి కి మంట పెట్టి, బహుజనవాదాన్ని గుండెల నిండా నింపి, “అంబేద్కరిజం” అంటే ఏమిటో తెలియచెప్పి,“బాబా సాహెబ్ అంబేద్కర్” ని విశ్వవ్యాప్తం చేసిన, మహా పురుషుడు “మాన్యవర్ కాన్షిరాం”. అని , మహాత్మా ఫూలే, పెరియార్, సాహూ,నారాయణ గురులకు జీవం పోసిన ప్రాణదాత, బ్రాహ్మణులు వగచిన చరిత్రను తిరగ రాసి, మహోన్నతమైన చరిత్రను మనకు అందించి, తిరుగులేని వ్యక్తిత్వానికి మారుపేరుగా నిలిచిన మహనీయుడు మన “కాన్షిరాం”.అని అన్నారు.వ్యక్తిగత జీవితం,ఆస్తి, అంతస్తు, స్వార్థం ద్వేషం,అసూయలకు అతీతుడుగా అవతరించిన “కారణజన్ముడ ని,బహుజనులకు ప్రేమ పంచడం,శిష్య గణానికి అధికారాన్ని అందించడం తప్ప మరేమీ ఆశించని అద్భుత సౌందర్యం మన “మాన్యవర్” అని కొనియాడారు. అగ్రకుల అధికార పీఠానికి పొగబెట్టి, “అంబేద్కరిజంతో” అధిపత్య కులాలను గంగ వెర్రులెత్తించిన అపరచాణక్యుడు మన “సాహెబ్ కాన్షీరామ్”అని అన్నారుఅంతేకాకుండా జ్ఞానానికి చిహ్నం అంబేద్కర్ అయితే రాజ్యాధికా రానికి చిహ్నం కాన్షిరాం అని ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆయన పని విధానంతో బెహెన్ కుమారి మాయావతి నాయక త్వంలో బహుజనుల కు రాజ్యాధికారం కోసం కృషి చేస్తామని కాన్షిరాం ఆశయ సాధనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బహుజన ప్రజలంతా కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఎస్పి నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి రక్తదాతలు కావాలి...

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జేసి రాహుల్ కుమార్ రెడ్డి





**అక్షరవిజేత,భీమవరం :** రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజ భవనంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జేసి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసి రక్తదాతలు కావాలని, ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యవసర వైద్యసేవలు పొందే వారికి రక్తం ఎంతో అవసరమని, దీన్ని అందరూ గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. యువజన సంఘం అధ్యక్షుడు జూలూరి వెంకటేష్ మాట్లాడుతూ 58 రోజులపాటు ఆమరణ నిరహార దీక్షలు చేసి ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని, ఆయన 125వ జయంతి సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, 70 మంది రక్తదానం చేశారని అన్నారు. అనంతరం 74 సార్లు రక్తదానం చేసిన సమయమంతుల నాని ని జేసి, సంఘ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో వబిలిశెట్టి వెంకటేశ్వరావు,తటవర్తి బదిరీ నారాయణ,వబిలిశెట్టి కిషోర్, పెరుమళ్ళ శివ,బోండా నిషాంత్, కారుమూరి నితీష్,పులవర్తి కాశీ,బోండా ప్రవీణ్, అక్షింతల ప్రసాద్, కారుమూరి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడు ఉన్నత చదువులు చదివితే సమాజానికి మేలు జరుగుతుంది...







### పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు....

**అక్షరవిజేత,భీమవరం:** పేదవాడు ఉన్నత చదువులు చదివితే దేశానికి,రాష్ట్రానికి ఎంతగానో మేలు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. భీమవరం సాగి రామకృష్ణంరాజు ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల 45వ వార్షికోత్సవం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో యువత కొరత పెరుగుతుందని ప్రస్తుతం ఉన్న యువతకీ ఉన్నత అవకాశాలు లభిస్తాయని దీనిని విద్యార్థులు ,యువత గమనించాలని ఆయన నొక్కి చెప్పారు. ఎంత నిరుపేదైనా క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తను ఆ విధంగా ఎందరో విజయాలు సాధించిన యువతను గమనించానని ఆయన పేర్కొన్నారు. కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ సాగి రామకృష్ణంరాజు గ్రామీణ ప్రాంతమైన చిన అమిరములో ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి ప్రపంచానికి ఉత్తమ ఇంజనీర్లను అందించారని పేర్కొన్నారు. భీమవరం ఒక ఎడ్యుకేషనల్ హబ్ గా మారటంలో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఒకటిగా అయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు సాగి ప్రసాదరాజు, సెక్రటరీ కం కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత వర్మలు మాట్లాడుతూ కళాశాల అన్ని విధాల అభివృద్ధి చెందటం వల్ల ప్రపంచ దేశాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకున్నారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు,ప్రిన్సిపల్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ కళాశాల మంచి ఫలితాలు సాధించడానికి యాజమాన్యం అందిస్తున్న ప్రోత్సాహం ,కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అందిస్తున్న సమిష్టి కృషి కారణంగా పేర్కొన్నారు. విద్యార్థుల ప్రగతికి కళాశాలలో ఉన్న ప్రయోగశాలలను జాతీయ స్థాయిలో ఉన్న అకడమిక్ నిపుణులు కూడా ప్రశంసిస్తున్నారని చెప్పారు. పరిశోధనలతో పాటు స్టార్టఫ్ లలో ఎస్ ఆర్ కే ఆర్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు రామరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వఅకాడమిక్ విభాగములు ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందించారు. సి




ఎస్ ఈ లో 9.71 పర్సెంట్ మార్కులు సాధించిన బంక ధార్మిక్ వివిధ విభాగాల్లో కనబరిచిన ప్రతిభకు మూడు బంగారు పథకాలు సాధించి రికార్డు సృష్టించారు.వీరితోపాటు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు నగదు బహుమతితో సత్కరించారు. రాష్ట్రస్థాయి అధ్యాపకక్రికెట్ టోర్నమెంట్లో నాలుగు సార్లు విజేతగా నిలిచిన కళాశాల అధ్యాపక క్రికెట్ టీంకు 80 వేల రూపాయలు విలువైన క్రికెట్ కిట్ అందించారు. అదేవిధంగా కళాశాలలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి బయటకు వెళ్లిన 26 మంది విద్యార్థిని విద్యార్థులకు బంగారు, రజిత పథకాలతో పాటు నగదు బహుమతులు కూడా అందించారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళి అర్పించిన జంపాల సీతారామయ్య




**అక్షర విజేత మైలవరం ప్రతినిధి:** ఆంధ్రరాష్ట్రం కోసం ఆమరణ నిరహార దీక్ష చేపట్టి తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది అని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా, ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి దాములవారి వీధిలో వివిఎం స్కూల్ పక్కన ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన ఆదివారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహనీయుల త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నుబొయిన చిట్టిబాబు, గంగా మధుసూదనరావు, చుట్టుకుదురు శ్రీనివాసరావు, చుట్టుకుదురు వాసు, మేడా శ్రీనివాసరావు, నడకుడిటి విఙ్ఞేశ్వరావు, మిక్కిలి విజయకుమార్, మళ్ళెంపూడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి తీవ్ర హానిచేసే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి...



**అక్షరవిజేత,భీమవరం :** మనిషి ఆరోగ్యానికి తీవ్ర హానిచేసే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం మన కర్తవ్యమని చైతన్య ఆటో యూనియన్ నాయకులు వీరవల్లి శ్రీనివాస్, పంపిన గోపి,మోగల్లు రమణ అన్నారు. భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండ్ వద్ద ఆటో యూనియన్ నాయకులతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం అందరి బాధ్యత అని,బట్ట సంచులను వినియోగించాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రజలు పాటించాలన్నారు.
అనంతరం ప్లాస్టిక్ రహిత ప్రతిజ్ఞ నిర్వహించారు.

# పొట్టి శ్రీరాములు సేవలు ఎనలేనివి ..



**అక్షరవిజేత,భీమవరం :** పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలో అభివృద్ధి కమిటీ, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వందన సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రిటైర్డ్ డిపివో అల్లూరి నాగరాజు (విజయనగరం), దేవస్థానం అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, సరిపిడకల రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు చేసిన సేవలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, కుక్కల బాలాజీ రాంప్రసాద్, మడిపల్లి చంద్రశేఖర్, కడలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాళీపట్నం పడమర గ్రామ పంచాయతీ నందు సింగిల్ యూజు ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీ





**అక్షరవిజేత,మొగల్తూరు:** పశ్చిమగోదావరి జిల్లా మొగ ల్తూరు మండలం కాళీపట్నం పడమర గ్రామపంచాయతీ నందు సింగిల్ యూజు ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీ నిర్వహించి వ్యాపారస్తులందరికీ మరియు ప్రజలకు అవగాహన కల్పించి మైకు ద్వారా ప్రకటన చేయడమైనది వ్యాపారస్తులు అందరూ ప్లాస్టిక్ కవర్లు బ్యాగులు ప్లాస్టిక్ బాటిల్స్ ,ప్లాస్టిక్ గ్లాసులు మరియు ప్లేట్లు అమ్మరాదని అలా చేసినచో జరిమానా రూ 2500 నుండి 5000 రూపాయలు వరకు విధించబడునని దీనికి భిన్నంగా చేసిన ఎడల పంచాయతీరాజ్ చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకొనబడునని తెలియపరచడమైంది అలాగే కొనుగోలు చేసే ప్రజలుకు పై తెలిపిన సింగల్ యూజు ప్లాస్టిక్ నిషేధంకు సంబంధించిన వస్తువులు కొనుగోలు చేరాదని కొనుగోలు చేసి వాడటం వలన వచ్చు అనారోగ్యాలు గురించి ప్రజలకు చెప్పటమైనది. పంచాయతీ వారికి అందరు సహకరించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో త్రిశూలపానిగారు పంచాయతీ విస్తరణ అధికారి నవీన్ కిరణ్ గారు పంచాయతీ కార్యదర్శి ఎం. సత్యనారాయణ గ్రామ సర్పంచ్ కవురు సావిత్రి ఆధినారాయనగ్రామపెద్దలు సచివాలయసిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అమరజీవి పొట్టి శ్రీరాములు 124 వ జయంతి వేడుకలు



**అక్షర విజేత, దేవరపల్లి:** దేవరపల్లి ఆర్యవైశ్య కల్యాణమండపం నందు ఆదివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాళీకృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త గుండ బాబురావు, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ వెలగ సాంబశివరావు, యువజన సంగం అధ్యక్షులు సుతపల్లి రామారావు, నూలు రమణ, కొత్త సత్యనారాయణ, చిరవూరి సత్యనారాయణ, తదితర ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పంచల వేడుకలలో శాసనసభ్యులు కృష్ణ ప్రసాదు



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి:**పజ్జూరు వారి పంచల వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పాల్గొన్నారు.ఎన్టీఆర్ జిల్లా,జి కొండూరు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు పజ్జూరు శ్రీనివాసరావు మనుమళ్ల పంచెల వేడుకలను ఆదివారం జి. కొండూరులో ఘనంగా జరుపుకున్నారు.పజ్జూరు వెంకటశివప్రసాద్-యామిని,దంపతుల కుమారులు,భాను వెంకటమణి సాయి అషిష్,షణ్ముఖ శ్రీ అభినవ్, ల నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కృష్ణప్రసాదు చిన్నారులనుఆశీర్వదించారు.వారికి,వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలక్ష్మీ రాజ్యలక్ష్మి పోలేరమ్మ అమ్మ వారు దేవస్థానంలో హుండీ లెక్కింపు...



**అక్షరవిజేత,భీమవరం:** ఆదిలక్ష్మీ రాజ్యలక్ష్మి పోలేరమ్మ అమ్మ వారు దేవస్థానంలో మంతెన రామ రాజు కలిగొట్ల గ్రూపు దేవాలయాముల కార్య నిర్వహణ అధికారి వారి పర్య వేక్షణ లోహుండీ లెక్కింపు చేయగా హుండీ ఆధాయం 5 నెలలకు కలిపి 74424/- రూపాయలు వచ్చినవి అని కార్య నిర్వహణ అధికారి తెలియజేసారు కార్యక్రమము లో గొట్టుముక్కల నాగ సితా రామరాజు కార్య నిర్వహణ అధికారి.నల్లం అన్నపూర్ణ నల్లం వెంకట కృష్ణ నాగేశ్వర రావు,నల్లం గోపాల కృష్ణ, యర్రంశెట్టి హనుమంతు రౌతు శ్రీనివాసు ఆలయ భక్త సమాజంతధీతరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన, కృష్ణ ప్రసాదు





**అక్షర విజేత మైలవరం ప్రతినిధి:**ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం పినపాక గ్రామానికి చెందిన, వేములకొండ వేణుగోపాలరావు, పద్మల, కుమారుడు లక్ష్మీ ప్రసాద్,వివాహం సాయినిఖిత,తో నేటి రాత్రి జరగనుంది. ఈ వివాహ మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు, వరుడు లక్ష్మీప్రసాద్ ని, వధువు సాయినిఖిత,ని ఆశీర్వదించి వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇదిలావుండగా పినపాక గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు, అందజేశారు. ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తాను ఎస్ ఆర్ కే ఆర్ పూర్వ విద్యార్థిని..

## మైత్రి మూవీస్ అధినేత రవిశంకర్...

**అక్షరవిజేత,భీమవరం:**తాను ఎస్ ఆర్ కే ఆర్ ఇంజ నీరింగ్ కళాశాల పూర్వ విద్యా ర్థినని తన తాజా చిత్రం రాబిన్ హుడ్ చిత్ర ప్రమోషన్ తను చదువుకున్న కళాశాలలో నిర్వహించటం తనకు ఎంతో ఆనందంగా ఉందని ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రి మూవీస్ నిర్మాతలలో ఒకరైన రవిశంకర్ పేర్కొన్నారు. మైత్రి మూవీస్ నితిన్ ,శ్రీ లీల జంటగా నిర్మించిన తాజా చిత్రం రాబిన్ హుడ్ చిత్రం ప్రమోషన్ లో భాగంగా ఆదివారం రాత్రి ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న కల్చరల్ ఫెస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ తను చదువుకున్న రోజుల్లో పాఠాలు బోధించిన అధ్యాపకులను ఒక్కొక్కరిని గుర్తు చేసుకుంటూ ఇక్కడకు రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మరొకసారి గుర్తు చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ ,డైరెక్టర్ డాక్టర్ జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు సినీ నిర్మాత రవిశంకర్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిత్రం విజయవంతమై సక్సెస్ మీట్ కూడా తమ కళాశాలలో ఏర్పాటు చేసుకోవా



లని సూచించారు.తమ శిష్యుడు రాష్ట్రంలోనే ప్రముఖ నిర్మాతల లో ఒకరిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలు నిర్మించి తమ కళాశాలకు వచ్చి గురువులను గుర్తించుకోవడం వార్షికోత్సవ వేళ తమకు ఎంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హీరో నితిన్ హీరోయిన్ శ్రీ లీలలు విద్యార్థులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితిన్ మాట్లాడుతూ తన సినిమా రిలీజ్ రోజున విద్యార్థులకు సెలవు ఇప్పించాలని చిరునవ్వులు చిందిస్తూ కళాశాల యాజ



మాన్యాన్ని చలోక్తిగా కోరారు.సుమారు రెండు గంటల పాటు చిత్రబృందం విద్యార్థినివిద్యార్థులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ మధ్య మధ్యలో వాళ్లతో ఇంట్రాక్ట్ అవుతూ పలు ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ చిత్రంలోని సన్నివేశాలతో అలరించారు. కళాశాల కల్చరల్ ఫెస్ట్ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల తో కలిసి డాన్స్ చేశారు చక్కని గీతాలు నృత్యాలతో అలరించారు. సుమారు రెండు గంటల పాటు హుషారుగా గడిపారు. కళాశాల కల్చరల్ ఫెస్ట్ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చక్కని గీతాలు నృత్యాలతో అలరించారు.

# పదోతరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**అక్షరవిజేత,.ఏలూరు:-**ఈనెల 17 నుంచి పదో తరగతి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు.పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కలెక్టర్ ఆల్ ద బెస్ట్ (శుభాకాంక్షలు) తెలుపుతూ, సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలన్నారు.పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవన్నారు.. పాఠశాల యూనిఫారం ధరించి పరీక్షకు హాజరు కాకూడదన్నారు.సోమవారం నుంచి మొదలయ్యే పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మార్చి 17 నుండి 31 వరకు 10 వ తరగతి రెగ్యులర్ వారికీ, 17 నుండి మార్చ్ 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు 10 వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి 12.45 వరకు జరుగుతాయన్నారు.



రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 133 కేంద్రాల్లో 25,179 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్స్ నుండి 793 , మంది విద్యార్థులకు గానూ 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలు కట్టుదిట్టంగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాకుండా చూడాలని సంబంధిత అధికారులు, ఇన్విజిలేటర్లకు ఇప్పటికే స్పష్టం చేశామన్నరు. పరీక్షలు నిర్వహించే సమయంలో అన్నిపరీక్షా కేంద్రాల పరిధిలో 163-బి సిఆర్ పిసి సెక్షన్ అమల్లో ఉంటుందన్న. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాలను, నెట్ సెంటర్లను మూసి ఉంచాలని ఆదేశించడం జరిగింది అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయలు కల్పించారన్నారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి వివిధ స్థాయిల్లో అధికారులను నియమించామన్నారు.అన్ని కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్లు,డిపార్ట్మెంటల్ అధికారులను నియమించమన్నారు.మరో ఐదుగురు అదనపు డిపార్ట్మెంటల్ అధికారులు, 62 మంది కస్టోడియన్లను నియమించమన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, రూట్ ఆఫీసర్లు,అసిస్టెంట్ రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణకు 1,120 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందన్నారు.

## పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**అక్షర విజేత మైలవరం ప్రతినిది:**పుష్పాలంకరణ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పాల్గొన్నారు. రెడ్డిగూడెం మండలం రాఘవపురం గ్రామానికి చెందిన చంద్రగిరి రాంబాబు, సుధారాణి,కుమార్తె పుష్పాలంకరణ వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు కృష్ణప్రసాదు. ఆదివారం పాల్గొన్నారు. చిన్నారి రమ్యశ్రీని ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని నిలువురాళ్లకు అరుదైన గౌరవం.. యునెస్కోలో చోటు !

**ముడుమాల్ :**తెలంగాణ రాష్ట్ర ప్రఖ్యాతిలో ముడుమాల్ నిలువురాళ్లు మరో కలికితురాయిగా నిలిచాయి. నారాయణపేట జిల్లా కృష్ణా మండలంలో ఉన్న ఈ నిలువు రాళ్లకు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా తాత్కాలిక జాబితాలో చోటు దక్కింది. ఈ విషయాన్ని పారిస్ లోని భారత బృందానికి యునెస్కో సమాచారం అందించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా అందుకు సంబంధించిన ప్రెస్ నోట్ ని సైతం పంచు కున్నారు.అంతేకాకుండా ఛత్తీస్‌గఢ్‌లోని కంగేర్ వ్యాలీ నేషనల్ పార్క్, పలు రాష్ట్రాల్లో నిర్మించిన అశోక శాసన ప్రదేశాలు, చౌసత్ యోగిని దేవాలయాలు, ఉత్తర భారతదేశంలోని గుప్త దేవాల యాలు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోని బుందేలాస్ రాజభవనాలు, కోటలు కూడా యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా తాత్కాలిక జాబితాలో చోటు దక్కించుకున్నాయి.నిలువు రాళ్లు చరిత్ర..ఈ నిలువురాళ్లను శిలాయుగానికి సంబంధించిన వాటిగా చారిత్రక పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నిలువురాళ్లు ఆదిమ మానవుల ఖగోళ పరిజ్ఞానానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# మహారాణా ప్రతాప్ వారసుడు ఇక లేరు వీరి చరిత్ర చూస్తే..

**ఉదయపూర :**మేవార్ రాజకుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. రాజ్పుత్ రాజు మహారాణా ప్రతాప్ సింగ్ వారసుడు, హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ చైర్మన్ అరవింద్ సింగ్ మేవార్ (81) ఆదివారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఉదయపూర్లోని సిటీ ప్యాలెస్లో తన నివాసంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్తతో మేవార్ ప్రాంతంలో శోకసంద్రం అలుముకుంది. అరవింద్ సింగ్ మేవార్ చాలా కాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్తను మేవార్ రాజకుటుంబం అధికారికంగా ధృవీకరించింది. సోమవారం ఉదయపూర్లో అరవింద్ సింగ్ మేవార్ అంత్యక్రియలు జరగనున్నాయి. ఈ అంత్యక్రియలకు రాజకుటుంబ సభ్యులు, ప్రముఖులు, ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది.-హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ చైర్మన్ గా..అరవింద్ సింగ్ మేవార్ హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ చైర్మన్ గా ఎన్నో సంవత్సరాలు పనిచేశారు. ఆయన నాయకత్వంలో ఈ హెూటల్స్ గ్రూప్ దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా గుర్తింపు పొందింది. రాజస్థాన్ యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఆయన హెూటళ్లను అభివృద్ధి చేశారు. పర్యాటక రంగంలో ఆయన చేసిన కృషి ఎంతో ప్రశంసనీయం. అరవింద్ సింగ్ మేవార్ మరణం మేవార్ ప్రాంతానికి తీరని లోటు. ఆయన కేవలం ఒక రాజు వారసుడు మాత్రమే కాదు, ఆయన ప్రజలందరికీ ఆత్మీయుడు. ఆయన మరణ వార్తతో ఉదయపూర్ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా తమ దుఃఖాన్ని వ్యక్తం చేస్తున్నారు.అరవింద్ సింగ్ మేవార్ జీవితం ఎందరికో ఆదర్శప్రాయమైనది. ఆయన తన వారసత్వాన్ని గౌరవిస్తూనే ఆధునిక ప్రపంచంలో తనదైన ముద్ర వేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుందాం. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.-మహారాణా ప్రతాప్ వారసత్వం:మహారాణా ప్రతాప్ సింగ్ (మే 9, 1540 - జనవరి 19, 1597) మేవార్ రాజ్యాన్ని పాలించిన గొప్ప రాజపుత్ర రాజు. ఆయన తన ధైర్యసాహసాలు, మొఘల్ చక్రవర్తి అక్బర్ యొక్క విస్తరణవాదానికి వ్యతిరేకంగా చేసిన పోరాటం కారణంగా భారతీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన హిందూ ధర్మం మరియు తన స్వతంత్ర రాజ్యాన్ని కాపాడుకోవడానికి చేసిన అలుపెరగని ప్రయత్నాలు ఆయనను ఒక స్ఫూర్తి దాయకమైన వ్యక్తిగా నిలిపాయి. మహారాణా ప్రతాప్ 1540 మే 9న రాజస్థాన్లోని కుంభల్గఢ్లో జన్మించారు. ఆయన తండ్రి మహారాణా ఉదయ్ సింగ్ మేవార్ రాజ్యాన్ని పాలించిన సిసోడియా రాజవంశానికి చెందినవారు. ఆయన తల్లి రాణి జీవత్ కన్వర్. ప్రతాప్ చిన్నప్పటి నుండి ధైర్యవంతుడుగా, బలవంతుడుగా పేరుగాంచాడు. ఆయన యుద్ధ విద్యలు, ఆయుధాల వినియోగంలో మంచి నైపుణ్యం సంపాదించాడు.1572లో మహారాణా ఉదయ్ సింగ్ మరణించిన తరువాత ప్రతాప్ మేవార్ సింహాసనాన్ని అధిష్టించారు. ఆ సమయంలో మొఘల్ చక్రవర్తి అక్బర్ భారతదేశంలోని



అనేక రాజ్యాలను తన ఆధీనంలోకి తెచ్చుకుంటున్నాడు. అనేక రాజపుత్ర రాజులు అక్బర్ ఆధిపత్యాన్ని అంగీకరించారు. కానీ ప్రతాప్ మాత్రం తన రాజ్యాన్ని స్వతంత్రంగా ఉంచాలని నిశ్చయించుకున్నారు. మహారాణా ప్రతాప్ మొఘలుల ఆధిపత్యాన్ని ఎప్పటికీ అంగీకరించలేదు. అక్బర్ అనేకసార్లు రాయబారులను పంపి ప్రతాప్ ను ఒప్పించడానికి ప్రయత్నించాడు, కానీ ప్రతాప్ తన నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడు. ఇది చివరికి మొఘలులకు , మేవార్కు మధ్య తీవ్రమైన సంఘర్షణకు దారితీసింది.

మహారాణా ప్రతాప్ , మొఘల్ సైన్యానికి మధ్య జరిగిన అత్యంత ముఖ్యమైన యుద్ధం హల్దీఘాటి యుద్ధం. ఇది 1576 జూన్ 18న రాజస్థాన్లోని హల్దీఘాటి వద్ద జరిగింది. ఈ యుద్ధంలో మహారాణా ప్రతాప్ స్వయంగా తన సైన్యానికి నాయకత్వం వహించారు. ఆయన యొక్క నమ్మకమైన గుర్రం చేతక్ ఈ యుద్ధంలో కీలక పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో మొఘల్ సైన్యం చాలా పెద్దదిగా ఉన్నప్పటికీ, మహారాణా ప్రతాప్ , ఆయన సైనికులు అద్భుతమైన ధైర్యంతో పోరాడారు. అయితే, మొఘలుల సంఖ్యాబలం ఎక్కువగా ఉండటంతో ఈ యుద్ధంలో మేవార్ ఓడిపోయింది. అయినప్పటికీ మహారాణా ప్రతాప్ మొఘ లులకు లొంగిపోకుండా అక్కడి నుండి సురక్షితంగా తప్పించు కున్నారు. హల్దీఘాటి యుద్ధం తరువాత కూడా మహారాణా ప్రతాప్ మొఘలులతో తన పోరాటాన్ని కొనసాగించారు. ఆయన అడవులు , కొండ ప్రాంతాలలో తలదాచుకుంటూ మొఘల్

# ఫుల్ గా తాగేసి.. ఆర్టీసీ బస్సు స్టెప్నీ టైరు మీద పడుకొని జర్నీ



**అనంతపురం :** విన్నంతనే ఓర్నీ అనిపించే ఈ ఉదంతం ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు చేసుకుంది. ఫుల్ గా తాగేసిన ఒకడు బస్సు వెనుకున్న స్టెప్నీ టైరు మీద పడుకొని ఇరవై కిలోమీటర్లు ప్రయాణించిన వైనం వెలుగు చూసింది. అంత దూరం ప్రయాణించిన తర్వాత కూడా ఏమీ కాకపోవటం చూస్తే.. లక్కీ ఫెలో అనుకోకుండా ఉండలేం.శనివారం మధ్యాహ్నం పన్నెండున్నర గంల సమయంలో కొత్త చెరువు నుంచి హిందూపురానికి ఆర్టీసీ బస్సు బయలుదేరింది. పెనుకొండ సమీపంలోని రాంపురం వద్ద బస్సు వెళుతున్న వేళలో.. టూవీలర్ మీద వెళుతున్న వారు.. బస్సును అర్జెంట్ గా ఆపాలంటూ సైగలు చేయటంతో బస్సు డ్రైవర్ బస్సు ఆపాడు. బస్సు కింద భాగంలో కాళ్లు వేలాడుతున్నట్లుగా చెప్పటంతో డ్రైవర్ షాక్ తిన్నాడు.వెంటనే.. వెనక్కి వెళ్లి బస్సు వెనకు భాగంలో కింద ఉంచే స్టెప్నీ టైరులో ఎవరో ఉన్నట్లుగా గుర్తించారు. చివరకు మద్యంమత్తులో ఉన్న వ్యక్తి స్టెప్నీ టైరునుంచి కిందకు దిగటంతో అవాక్కు అయ్యారు. అతడి వివరాలు అడిగితే చెప్పకపోవటంతో.. అతడ్ని మందలించి పంపేశారు. 20 కిలోమీటర్లు ప్రయాణించినా... ఎలాంటి ప్రమాదం కాకపోవటంతో తమకు పెద్ద గండం తప్పిందంటూ బస్సు డ్రైవర్.. కండెక్టర్ విజయలక్ష్మితో పాటు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్న పరిస్థితి. ఈ ఉదంతం ఆర్టీసీ వర్గాల్లో సంచలనంగా మారింది.

# అవును.. ఈ బస్సుకు డ్రైవర్ లేడు ఎక్కడంటే?

**యూరోప్ :** ఒక బస్సు యూరోప్ లో సందడి చేస్తోంది. యూరోపియన్లు ఆ బస్సు గురించి ఆసక్తిగా మాట్లాడుకుంటున్నారు. బస్సు గురించి యూరోపియన్లు అంతలా మాట్లాడుకోవటమా? అన్న సందేహం అక్కర్లేదు. దీనికి కారణం..సదరు బస్సుకు డ్రైవర్ లేకపోవటమే. ఈ డ్రైవర్ లెస్ బస్సులో జర్నీ చేసేందుకు ఆసక్తి చూపే వారి సంఖ్య ఎక్కువ అవుతోంది. డ్రైవర్ లేకున్నా.. బస్సులో ఎక్కి జర్నీ చేసేందుకు ధైర్యం చేస్తున్న వారికి నజరానాగా.. ఉచితంగా బస్సులో ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తోంది స్పెయిన్ ప్రభుత్వం.స్పెయిన్ రాజధాని బార్సిలోనా నగర వీధుల్లో సందడి చేస్తున్న ఈ బస్సు అతి తక్కువ దూరంలోనే నడుపుతున్నారు. అందులో బస్సు ఎక్కే ప్రయాణికులకు వారం పాటు ఎలాంటి ఛార్జ్ వసూలు చేయట్లేదు. డ్రైవర్ లెస్ విద్యుత్ వాహనం బార్సిలోనా సిటీకి ప్రత్యేక ఆకర్షణగా మారింది. మొదట్లో ఆసక్తిగా చూ శారే కానీ ప్రయాణించేందుకు ఇష్టపడని పలువురు.. ఇప్పుడు మాత్రం అందుకు భిన్నంగా ఈ బస్సులో జర్నీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.గంటకు 40కిలోమీటర్ల వేగంగా ప్రయాణించే ఈ బస్సును ఒకసారి ఛార్జ్ చేస్తే 120కిలోమీటర్ల వరకు ప్రయాణించే వీలుంది. ఈ బస్సు చుట్టూ 10 అత్యాధునిక కెమెరాలు.. సెన్సార్ లతో పని చేసేలా ఏర్పాటు చేశారు. ఈ బస్సును కేవలం 2.2 కిలోమీటర్ల రౌండ్ పరిధిలోనే నడుపుతున్నారు. ఈ దూరానికి నాలుగు స్టాపులు ఏర్పాటు చేశారు. డ్రైవర్ లెస్ వాహనాల తయారీలో పేరున్న వీరైడ్ సంస్థతో ఫ్రెంచ్ దిగ్గజ కార్ల సంస్థ రెనాల్ట్ తో చేతులు కలిపి ఈ అత్యాధునిక బస్సును తయారు చేశారు. అయితే.. ఈ తరహా బస్సు ఇప్పటివరకు లేదా అంటే.. జపాన్.. అమెరికా దేశాల్లో ఉన్నప్పటికి యూరోప్ కు మాత్రం ఇదే తొలి బస్సు.సాధారణ ఇంజిన్ తో నడిచే బస్సుల్లో ప్రయాణించి బోర్ కొట్టిందని.. అందుకే ఈ డ్రైవర్ లెస్ బస్సును ఎక్కినట్లుగా యూత్ చెబుతున్నారు. ఈ బస్సు పని తీరు బాగుందన్న ఫీడ్ బ్యాక్ వస్తోంది. సిగ్నల్ల వద్ద పక్కాగా ఆగటంతో పాటు.. ఎవరైనా పాదచారులు రోడ్డుదాటే వేళలో ట్రాఫిక్ నిబంధనల్ని తూచా తప్పకుండా పాటిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోలేదని చెబుతున్నారు. ఈ బస్సులో ఎక్కినోళ్లు మాత్రమే కాదు.. ఎక్కని వారు మాత్రం చేస్తున్న ఒక పనేమంటే.. బస్సుతో సెల్ఫీ దిగటం. ఈ డిజిటల్ ప్రపంచంలో ఏమున్నా.. లేకున్నా ఫోటోలు ముఖ్యం కదా.




# టీడీపీ కార్యర్తలను నరికేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరుడు

**చిత్తూరు :** ఉమ్మడి చిత్తూరులో చోటు చేసుకున్న దారుణహత్య షాకింగ్ గా మారింది. తెలుగుదేశం కార్యకర్తను వెంటాడి కత్తితో మెడ నరికేసిన వైనం సంచలనమైంది. పెద్ద వయస్కుడైన రామక్రిష్ణనాయుడ్నికత్తితో నరికేసి.. ఆయన కొడుకును హతమార్చే ప్రయత్నం చేయగా తప్పించుకున్నాడు. హత్య చేసిన వ్యక్తి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అనుచరుడిగా చెబుతున్నారు. టీడీపీలో యాక్టివ్ గా ఉండే రామక్రిష్ణనాయుడ్ని దారుణంగా హత్య చేసిన వైనంపై నిరసన వ్యక్తమవుతోంది. అధికారంలో కూటమి ప్రభుత్వం ఉన్నా.. పుంగనూరు నియోజకవర్గంలో మాత్రం పెద్దిరెడ్డి హవానే నడుస్తుందన్న ప్రధాన ఆరోపణ ఇప్పుడు అధికార పార్టీకి సవాలుగా మారింది.తనకు వైసీపీ కార్యకర్తల నుంచి ప్రాణహాని ఉందని రెండు వారాల క్రితం రామక్రిష్ణ పోలీసులకు వీడియో ద్వారా విన్నవించుకున్నా.. పట్టించుకోలేదని.. ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటమే తాజా హత్యకు కారణంగా ఆరోపిస్తున్నారు. ఈ ఉదంతం అనంతరం సీఐ.. హెడ్ కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా.. పోయిన ప్రాణం తిరిగి రాని పరిస్థితి.పుంగనూరు మండలం చంద్రమాకులపల్లి పంచాయితీ క్రిష్ణాపురానికి చెందిన 55 ఏళ్ల రామక్రిష్ణ నాయుడు టీడీపీలో చురుకైనా కార్యకర్త. వైసీపీ ఐదేళ్ల పాలనను ఆయన ఎండగట్టేవారు. 20 ఏళ్ల క్రితం టీడీపీ హయాంలోఇంటి పట్టాలు ఇవ్వగా..ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకుంటూ ఉంటే వైసీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ తరఫు పోలింగ ఏజెంట్ గా వ్యవహరించారు. ఫలితాలు వెలువడిన రోజున కేక్ కట్ చేసి.. టపాసులు కాల్చి తన ఆనందాన్ని ప్రదర్శించాడు.దీన్ని జీర్ణించుకోలేని వైసీపీ కార్యకర్తలు వెంకటరమణ.. గణపతి.. మహేశ్.. త్రిలోక్ లు ఎన్నికల ఫలితాలు వెల్లడైన రోజునే రామక్రిష్ణపై దాడికి దిగారు. వీరి దాడిని అడ్డుకునే ప్రయత్నం చేసిన రామక్రిష్ణ భార్య దేవమ్మను బైక్ తో ఢీ కొట్టారు. దీంతో ఆమె రెండు కాళ్లు దెబ్బ తిన్నాయి. తమపై జరిగిన దాడికి సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. ఇరువురిపైనా కేసులు పెట్టటం గమనార్హం.ఊళ్లో వైసీపీ అధిక్యతే ఉండాలని వార్నింగ్ ఇస్తూ ఇప్పటికి నాలుగుసార్లు రామక్రిష్ణపై హత్యాయత్నానికి పాల్పడితే.. తప్పించుకున్నాడు. ఐదోసారి మాత్రం ప్రాణాలు పోగొట్టుకున్నాడు. రెండు వారాల క్రితం తన పొలంలో ట్రాక్టర్ తో మట్టి తరలిస్తుండగా వైసీపీ కార్యకర్తలు డ్రైవర్ తో గొడవకు దిగి కొట్టారు. అడ్డు వచ్చిన రామక్రిష్ణను చితకబాదారు. అక్కడితో ఆగకుండా అతని కొడుకు.. కోడలిపైనా దాడి చేశారు. దీనిపై సీఐ శ్రీనివాసులకు కంప్లైంట్ చేసినా స్పందించలేదు. దీంతో తమపై దాడి చేసినా చర్యలు తీసుకోరా? అంటూ గట్టిగా ప్రశ్నించగా ఐదు నిమిషాలు సెల్ లో కూర్చోబెట్టి వదిలేశారు.శుక్రవారం రాత్రి నరసింహస్వామి రథం ఊరేగింపులోనూ వైసీపీ కార్యకర్తలు దౌర్జన్యానికి దిగారు. శనివారం ఉదయం రామక్రిష్ణ కొడుకు సురేశ్ ఒక షాప్ ముందు కూర్చొని ఉంటే.. వేటకొడవళ్లతో వచ్చి చంపే ప్రయత్నం చేయగా.. గాయాలతో తప్పించుకున్నాడు. అదే సమయంలో ట్రాక్టర్ మీద వస్తున్న రామక్రిష్ణపై దాడికి తెగబడిన వెంకటరమణ కత్తితో మెడపై నరికాడు. దీంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించి.. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలోనే మరణించాడు.కొద్దికాలంగా తమపై వైసీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నా.. పోలీసులు స్పందించలేదని రామక్రిష్ణ కుటుంబీకులు వాపోతున్నారు. సీఐ పక్షపాత వైఖరితో వైసీపీ కార్యకర్తలకే వత్తాసు పలుకుతున్నారని.. ఇప్పటికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హవానే నడుస్తుందని చెబుతున్నారు.



# దుస్తులే దొరికాయి.. సుదీక్ష జాడలేదు.. బీచ్ లో అసలేమైంది?



**డొమినికన్ రిపబ్లిక్ :** డొమినికన్ రిపబ్లిక్‌లో అదృశ్యమైన భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోణంకి కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. మార్చి 6వ తేదీ నుంచి కనిపించకుండా పోయిన సుదీక్ష ఆచూకీ ఇప్పటికీ మిస్టరీగానే ఉండగా తాజాగా బీచ్ వద్ద ఆమె దుస్తులు లభ్యం కావడం కలకలం రేపుతోంది. పోలీసులు ఆమె కోసం విస్తృతంగా గాలిస్తుండగా, బీచ్‌లోని లాంజ్ కుర్చీలో సుదీక్ష దుస్తులు ఉన్నట్లు కొన్ని దృశ్యాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి.స్థానిక మీడియా కథనాల ప్రకారం.. సుదీక్ష దుస్తులు కొంతమేర మట్టిలో కూరుకుపోయి ఉన్నాయి. ఆమె నీటిలోకి వెళ్లే ముందు వాటిని అక్కడ వదిలి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. చివరిసారిగా సుదీక్ష ధరించిన దుస్తులు ఇవేనని భావిస్తున్నారు. వర్జీనియాకు చెందిన 20 ఏళ్ల సుదీక్ష కోణంకి, మరో ఐదుగురు స్నేహితురాళ్లతో కలిసి డొమినికన్ రిపబ్లిక్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ప్యూంటా కానాకు విహారయాత్రకు వెళ్లింది. మార్చి 6న స్థానిక రియూ రిపబ్లికా రిసార్ట్ బీచ్ వద్ద ఆమె చివరిసారిగా కనిపించింది. ఆ తర్వాత తన గదికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన స్నేహితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి పోలీసులు ఆమె కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.పోలీసులు సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మార్చి 6వ తేదీ తెల్లవారుజామున 3 గంటల వరకు సుదీక్ష తన స్నేహితులతో కలిసి రిసార్ట్‌లో జరిగిన పార్టీలో పాల్గొన్నట్లు గుర్తించారు. ఆ తర్వాత ఆమె ఐయోవాకు చెందిన 24 ఏళ్ల టూరిస్ట్ జాషువా స్టీవెన్ రిబెతో కలిసి బీచ్‌కు వెళ్లినట్లు పోలీసులు కనుగొన్నారు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా అతను పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్లు సమాచారం.ఈ కేసులో కొత్త కోణాన్ని వెలుగులోకి తెస్తూ, సుదీక్ష తల్లిదండ్రులు తమ కుమార్తెను ఎవరైనా కిడ్నాప్ చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ దిశగా కూడా దర్యాప్తు చేపట్టాలని వారు పోలీసులను అభ్యర్థించారు. ఈ నేపథ్యంలోనే బీచ్ వద్ద సుదీక్ష దుస్తులు కనిపించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఆమె ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయిందా? లేక కిడ్నాప్ నకు గురైందా? అనే ప్రశ్నలు ఇప్పుడు అందరినీ వెంటాడుతున్నాయి.సుదీక్ష దుస్తులు లభ్యం కావడంతో పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఆ దుస్తులను ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపే అవకాశం ఉంది. జాషువా స్టీవెన్ రిబెను మరింత లోతుగా విచారించే అవకాశం కూడా ఉంది.

# ఇటు పాక్ లో.. అటు యెమెన్ లో భీకర దాడులు మరణాలు

**పాకిస్తాన్ :** పాకిస్తాన్ లో వేర్పాటు వాదం.. యెమెన్ లో ఉగ్రవాదం.. ఈ రెండింటి ఫలితంగా ఒకేరోజు భీకర దాడులు జరిగాయి.. పాకిస్తాన్ సైని కులపై బలూచీస్తాన్ లో బలూచీలు మెరుపు దాడి చేసి 90 మందిని హతమార్చగా.. మధ్య ఆసియాలో హూతీలపై అమెరికా భీకర దాడు ల్లో 31 మంది ఉగ్రవాదులు మృతి చెందారు.. రెండూ సమీప దేశాల్లోనే ఒకేరోజు ఈ దాడుల్లో దాదాపు 121 మంది మరణి ంచడంతో నెత్తురోడింది. యెమెన్‌లో హూతీ తిరుగుబాటుదారులపై అమెరికా సైనిక చర్యను ప్రారంభించింది, ఇది ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత పెంచింది. యెమెన్ రాజధాని సనా, సదా, అల్ బైదా మరియు రాడా ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దా డులు జరిగాయి. హూతీ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం ఈ దాడులలో 31 మంది మరణించగా, 101 మంది గాయపడ్డారు, మృ తులలో మహిళలు మరియు పిల్లలు ఎక్కువగా ఉన్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్, తమ నౌకలు, విమానాలపై హూతీ దాడులను సహించబోమని స్పష్టం చేసింది. హూతీ పొలిటికల్ బ్యూరో ఈ దాడులను యుద్ధ నేరాలుగా ఖండించింది. ప్రతిస్పందించడానికి తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హూతీ తిరుగుబాటుదారులపై తీవ్రంగా స్పందించారు. "హూతీలు, మీ సమయం ఆసన్నమైంది. మీ దాడులను వెంటనే ఆపండి. ఊహించని పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ఆయన ట్రూత్ సోషల్‌లో రాశారు. ప్రపంచ జలమార్గాల్లో అమెరికా వాణిజ్య , యుద్ధ నౌకల స్వేచ్ఛా ప్రయాణానికి ఏ ఉగ్రశక్తీ అడ్డుకోలేదని ఆయన స్పష్టం చేశారు. హూతీలకు మద్దతు నిలిపివేయాలని ఇరాన్‌ను హెచ్చరించారు మరియు వారి చర్యలకు ఇరాన్ పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

మరోవైపు, పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్ మరోసారి రక్తంతో తడిసిపోయింది. ఆదివారం నాడు నోష్కి ప్రాంతంలో సైనికులు ప్రయా ణిస్తున్న మిలిటరీ కాన్వాయ్ లక్ష్యంగా చేసుకొని దుండగులు బాంబు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోగా, మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. అయితే, బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) మాత్రం ఈ దాడిలో 90 మంది సైనికులను హతమార్చినట్లు ప్రకటించడంతో కలకలం రేగింది.నోష్కి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రాథమిక దర్యాప్తులో ఇది ఆత్మాహుతి దాడిగా తేలింది. సైనికుల కాన్వాయ్ వెళుతుండగా ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించడంతో ఆ ప్రాంతం ఒక్కసారిగా దద్దరిల్లింది. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మరోవైపు, ఈ దాడికి



బాధ్యత వహిస్తూ బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఓ ప్రముఖ మీడియా సంస్థకు మెయిల్ పంపింది. తమ ఫిదాయీ యూనిట్ 'మజీద్ బ్రిగేడ్' ఈ దాడిని నిర్వహించిందని బీఎల్ఏ ప్రకటి ంచింది. ఎనిమిది బస్సులు కలిగిన పాక్ మిలిటరీ కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకున్నామని, పేలుడు ధాటికి ఒక వాహనం పూర్తిగా ధ్వంసమైందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా, పేలుడు జరిగిన వెంటనే బీఎల్ఏకు చెందిన ఫతే స్క్వాడ్ మరో బస్సును చుట్టుముట్టి అందులో ఉన్న సైనికులను కూడా హతమార్చిందని ఆ మెయిల్‌లో తెలిపారు. ఈ ఘటనలో తమ విరోధుల మరణాల సంఖ్య 90కి చేరుకుందని బీఎల్ఏ ధీమా వ్యక్తం చేసింది.అయితే, పాకిస్థాన్ సైన్యం మాత్రం ఈ దాడిలో ఐదుగురు సైనికులు మాత్రమే మృతి చెందినట్లు ధృవీకరించింది. లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. బీఎల్ఏ ప్రకటనకు, సైన్యం వెల్లడించిన లెక్కలకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటంతో అసలు ఎంతమంది సైనికులు మరణించారనే విషయంపై స్పష్టత కొరవడింది.ఈ ఘటన బలూచిస్థాన్‌లో నెలకొన్న అస్థిర పరిస్థితులకు అద్దం పడుతోంది. ఇటీవల ఇదే ప్రాంతంలో వేర్పాటువాద మిలిటెంట్లు ప్రయాణికుల రైలును హైజాక్ చేసిన ఘటన ఇంకా మర్చిపోకముందే మరోసారి ఇంతటి దారుణానికి ఒడిగట్టడం ఆందోళన కలిగిస్తోంది. దాదాపు 400 మంది ప్రయాణికులతో వెళ్తున్న రైలుపై దాడి చేసి వారిని బందీలుగా మారుృకుని పలువురిని హతమార్చడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే వరుసగా జరుగుతున్న ఇలాంటి దాడులు పాకిస్థాన్ భద్రతా బలగాలకు పెద్ద సవాలుగా మారుతున్నాయి. బలూచిస్థాన్‌లో వేర్పాటువాదుల కార్యకలాపాలు పెరుగుతుండటంతో శాంతిభద్రతల పరిరక్షణ కష్టతరంగా మారుతోంది. ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. మొత్తానికి ఆదివారం నాటి బాంబు దాడి బలూచిస్థాన్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది. ప్రాణాలు కోల్పోయిన సైనికుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని అందరూ ఆశిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ రెండు సంఘటనలు తెలియజేస్తున్నాయి.

# వివేకా హత్య కేసు.. గవర్నర్ రంగంలోకి దిగాల్సిందేనా ?

**కడప :** మాజీ మంత్రి వైఎస్ జగన్ సొంత చిన్నాన్న అయిన వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురి అయి మార్చి 15 నాటికి ఏకంగా ఆరేళ్ళు అయింది. వివేకానందరెడ్డి సరిగ్గా 2019 ఎన్నికల షెడ్యూల్ కి కొద్ది రోజుల ముందు మరణించారు. అప్పట్లో ఆయన హత్య రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. అయితే ఈ కేసు విషయంలో మొదట వైసీపీ నేతలు గుండె పోటు అన్నారు. తరువాత గొడ్డలి పోటు అని పోస్టు మార్టం లో తేలింది.నాడు అధికారంలో ఉన్న టీడీపీ మీదనే విమర్శలు చేశారు వైసీపీ అగ్ర నేతలు. మొత్తానికి 2019 ఎన్నికల ముందు సీబీఐ విచారణను డిమాండ్ చేసిన వైసీపీ నేతలు ఆ తరువాత మాత్రం ఏపీ పోలీసులతోనే విచారణ జరిపించారు. ఇక వివేకా కుమార్తె సునీత దీని మీద చేసిన న్యాయ పోరాటం తరువాత సీబీఐ విచారణకు ఆదేశించారు. జగన్ సీఎం గా ఉన్న మూడేళ్ళ కాలంలో ఈ కేసు ఒక కొలిక్కి రాలేదని నాటి వైసీపీ ప్రభుత్వం తెర వెనక నుంచి తనకు ఉన్న బలంతో అడ్డుకుంటోందని ఆరోపణలు చేసిన వైఎస్ వివేకా కుటుంబానికి కానీ నాటి వైసీపీ ప్రత్యర్ధి పార్టీలకు కానీ ఇపుడు ఈ కేసు ఇంకా అలాగే ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏకంగా పది నెలలకు దగ్గర అవుతోంది. మరి ఈ కీలక సమయంలో అయినా వివేకా హత్య కేసుని ఎందుకు ఒక కొలిక్కి తేలేకపోతున్నారు అన్నదే చర్చగా ఉంది. వివేకా కుమార్తె సునీత అయితే ఆరేళ్ళు అయింది తన తండ్రి చనిపోయి. అయినా దోషులకు శిక్ష పడడం లేదు అని వాపోయారు.అంతటితో



ఆగని ఆమె ఏకంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ వద్దకు వెళ్ళి ఈ కేసు మీద జోక్యం చేసుకోవాలని కోరడం సంచలనం రేపుతోంది. ఈ కేసు పూర్వాపరాలు అన్నీ ఆమె గవర్నర్ కి స్వయంగా వివరించారు. ఈ కేసులో నిందితులలో ఒకరు మినహా అందరూ బెయిల్ మీద బయటే ఉన్నారన్నది ఆమె తెలిపారు. ఇంత సుదీర్ఘమైన కాలం గడచినా ఈ కేసులో ఇంతవరకూ ఎవరికీ శిక్ష అయితే పడలేదు.ఇక వివేకా హత్య కేసులో దర్యాప్తు వేగవంతంగా జరిగేలా గవర్నర్ జోక్యం చేసుకుని సంబంధిత శాఖలను ఆదేశించాలని ఆమె కోరారు. తన తండ్రిని అతి కిరాతకంగా ఎలా హత్య చేశారు అన్నది ఆమె పూర్తి వివరాలతో గవర్నర్ కి తెలిపారు. గత ఆరేళ్ళుగా ఈ కేసు విషయంలో చోటు చేసుకున్న పరిణామాలు అన్నీ కూడా ఆమె గవర్నర్ కి వివరించారు.ఇదిలా ఉంటే ఈ కేసు ఇంకా ఎందుకు నత్తనడకగా సాగుతోంది అన్నది చర్చకు వస్తోంది. రాజకీయంగా ఒత్తిడి పెట్టే స్థితిలో అయితే వైసీపీ లేదు. ఆ పార్టీ అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతోంది. ఏపీలో కేంద్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయి. వివేకా కుమార్తె సునీత టీడీపీ కూటమికి మద్దతుగానే ఉన్నారు. ఆమెకు అధికార పార్టీలో మంచి సంబంధాలే ఉన్నాయని చెబుతారు.

మరి ఇన్ని రకాలుగా సానుకూలత ఉన్నా వివేకా హత్య కేసు మిస్టరీ వీడకపోవడం అంటే ఆశ్చర్యంగానే ఉంది అని అంటున్నారు. ఈ కేసు విషయంలో ఏమి జరుగుతోంది అన్నది అయితే అందరికీ ఉత్కంఠంగానే ఉంది. మరి గవర్నర్ రంగ ప్రవేశం చేయాలా ఆయన జోక్యంతో ఈ కేసు ముందుకు కదులుతుందా అన్నది అంతా చర్చించుకుంటున్నారు ఇక వివేకా హత్య కేసు మీద గత ఎన్నికల్లో సునీత షర్మిల చేసిన ప్రచారం వల్ల వైసీపీకి కడప జిల్లాలో దారుణమైన ఓటమి లభించింది.వైసీపీ అయితే రాజకీయంగా ఈ కేసు వల్ల భారీగానే నష్టపోతోంది. నిందితులు ఎవరో తెలిస్తే వైసీపీకి లాభమా నష్టమా అన్నది పక్కన పెడితే ఒక మాజీ మంత్రికి కుటుంబానికి న్యాయం దక్కినట్లు అవుతుందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం పట్టుదల పడితే ఈ కేసుని చేదించవచ్చు అని ఒక వైపు వినిపిస్తూంటే మరో వైపు ఇది రాజకీయ అస్త్రంగానే ఈ రోజుకీ ఉండడం విశేషంగా చెప్పుకుంటున్నారు. మరి వివేకా హత్య చేసిన వారు ఇంతకీ ఎవరు అన్నది మాత్రం అతి పెద్ద ప్రశ్నగానే ఉంది.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com